తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్
శుక్రవారం 31 అక్టోబర్ 2025
పేజీలు : 10
Follow :

# నేలవాలిన ఆశలు !

- రైతుల కళ్ళల్లో కన్నీళ్లు మిగిల్చాయి
- అకాల వర్షాలు అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చాయి
- మార్కెట్లో ఉన్న ధాన్యం మొలకలు వస్తున్న వైనం
- తేమ శాతం పేరుతో 14 మ్యాచర్ రావాలని రైతులను ఇబ్బంది పెడుతున్న అధికారులు
- మిల్లర్లకు కొమ్ముకస్తున్న అధికారులు
- ఆందోళనలో వరి, మక్కజొన్న రైతులు
- శ్రమటోడ్చి సాగు చేస్తున్న రైతులకు ఆదిలోనే ఆటంకం..




**నంగునూరు, అక్టోబర్ 30 (జనం సాక్షి)**
అకాల వర్షాలు అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చాయి. వందలాది ఎకరాల్లో పంట పొలాలు దెబ్బతిన్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలతో భారీగా పంట నష్టం వాటిల్లింది. దిగుబడి బాగా వస్తుందనుకున్న అన్నదాతల ఆశలకు గండిపడింది. లో వరి, మక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. పంటల నష్టంపై వ్యవసాయ శాఖ వివరాలు సేకరించి నివేదికలను ప్రభుత్వానికి పంపించింది. అకాల వర్షాలతో నష్టపోయిన అన్నదాతలను నష్టపరిహారం అందించి రైతులకు భరోసా ఇవ్వాలని యోచిస్తున్నది. చెడగొట్టు వానలకు తోడు గాలి దుమారం తీవ్రంగా చేటు చేసింది. శ్రమటోడ్చి సాగు చేస్తున్న రైతులకు ఆదిలోనే ఆటంకం ఎదురైనట్లుగా మారింది. ఊహించని విపత్తుతో కొంత మంది రైతులను కోలుకోకుండా చేసింది. ఏపుగా ఎదిగిన వరి పంట నేలవాలి పూర్తిగా పనికి రాకుండా పోయింది. దెబ్బతిన్న పంటలను చూసి కర్షకులు కంటతడి పెడుతున్నారు. తమకు ఎదురైన నష్టాలను తలచుకొని అధికారులు, ప్రజా ప్రతినిధుల ఎదుట ఆవేదన వెలిబుచ్చుతున్నారు. పంట నష్టపరిహారం ద్వారా రైతులకు సాంత్వన చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని రైతులు కోరుతున్నారు. సకాలంలో పరిహారం అందించి కర్షకుడి కన్నీటిని తుడిచేలా తెలంగాణ వ్యవసాయ శాఖ పాటు పడాలని కోరుతున్నారు.



# గత ఏడాది డిమాండ్‌లో 50 శాతమే సరఫరా

**ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**జడ్చర్ల, అక్టోబర్ 30 (జనంసాక్షి):** నియోజకవర్గంలోని 389 పెరీనియల్, సీజనల్ చెరువులలో గత ఏడాది కంటే రెట్టింపు సంఖ్యలో చేప పిల్లలను వదలనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. గత ఏడాది నియోజకవర్గంలోని చెరువుల్లో 23.86 లక్షల చేప పిల్లలను వదల గా, ఈ ఏడాది 49.53 లక్షల చేప పిల్లలను చెరువుల్లోకి వదలనున్నట్లు తెలిపారు. గత ఏడాది డిమాండ్‌లో 50 శాతం మాత్రమే చేప పిల్లలను ప్రభుత్వం సరఫరా చేయగా, ఈ విషయాన్ని తాను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఈ ఏడాది 100శాతం చేప పిల్లలను ప్రభుత్వం సరఫరా చేస్తోందని చెప్పారు. తన వినతిపై స్పందించిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం 389 చెరువులు ఉండగా వీటిలో నస్రుల్లాబాద్, మిడ్జిల్ చెరువులు ఎప్పుడూ నీళ్లు ఉండే పెరీనియల్ చెరువులని, మిగిలినవి వర్షా కాలంలో కురిసే నీటితో నిండే సీజనల్ చెరు వులని గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. గత ఏడాదిలో కూడా వర్షాలు పుష్కలంగానే కురిసినా అప్పట్లో చెరువులకు సరఫరా చేయాల్సిన చేప పిల్లల్లో 50 శాతం మాత్రమే సరఫరా చేసారని, ఇది అంతకు ముందు ఏడాది చేసిన సరఫరా కంటే తక్కువని చెప్పారు. దీని వల్ల చేపల వేటతో పొట్టపోసుకొనే ముదిరాజులు


Anirudh Reddy Janampalli
Yours sincerely,
(ANIRUDH REDDY JANAMPALLI)

నష్టపోతా రనే విషయాన్ని లేఖ ద్వారా అప్పట్లోనే తాను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వచ్చే ఏడాదిలో 100 శాతం చేప పిల్లల పంపిణీకి చర్యలు తీసుకుం టామని సీఎం హామీ ఇచ్చారని గుర్తు చేసారు. సీఎం ఇచ్చిన హామీ ప్రకారంగానే ఈ ఏడాది 100% చేప పిల్లలను పంపిణీ చేస్తున్నారని చెప్పారు. నస్రుల్లాబాద్, మిడ్జిల్ పెరీనియల్ చెరువులకు గత ఏడాది 90 వేల చేప పిల్లలను మాత్రమే సరఫరా చేయగా ఈ ఏడాది 1.80 లక్షల చేప పిల్లలు సరఫరా చేయనున్నారని తెలిపారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

**కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 30(జనం సాక్షి):** పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం మద్దూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని, జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలోని సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సిబ్బంది హాజరు స్టాక్ రిజిస్టర్ మందుల స్టాకు తదితర అంశాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకు న్నారు. ఓపి ఎన్ని వస్తున్నాయని అడిగారు. ఆస్పత్రిలోని వివిధ విభాగాలను కలెక్టర్ పరిశీలించి పరిశుభ్రత పై మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. వైద్యులు వైద్య సిబ్బంది సకాలంలో హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. 30 ఏళ్లు పైబడిన వారందరికీ స్క్రీనింగ్ చేయా లని సూచించారు. ఓపీ రిజిస్టర్ ప్రకారం 95 మంది రోగులకు 75 మందికి



మాత్రమే మందులను ఇచ్చారని కలెక్టర్ ప్రశ్నించగా 75 మందికి మాత్రమే మందులు అవసరమని, మిగతా వారు కేవలం వైద్య పరీక్షలు మాత్రమే చేసుకున్నారని ఫార్మాసిస్టు తెలిపారు. అనంతరం కలెక్టర్ జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. మిగతా9లో



# ఏసీబీ వలలో ట్రాన్స్కో డిఈ

**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 30 (జనం సాక్షి):** పౌల్ట్రీ ఫామ్‌లో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు డబ్బులు డిమాండ్ చేసిన మెదక్ ట్రాన్స్కో డీఈ షేక్ షరీఫ్ చాంద్ బాషా గురు వారం ఏసీబీ అధికారులకు చిక్కాడు. పాపన్న పేట మండలం సీతానగరంకు చెందిన పాప గారి భాస్కర్ ఫౌల్ట్రీ ఫామ్‌లో ట్రాన్స్ ఫార్మర్ కోసం దరఖాస్తు చేసుకోగా అందుకు రూ. 40 వేలు లంచం డిమాండ్ చేయగా 30 వేల రూపాయలు ఇచ్చుటకు ఒప్పందం కుదిరింది. ఇందుకుగాను రైతు నాలుగు రోజుల క్రితం డిజిటల్ పేమెంట్ మిగతా9లో

# రైతులకు అండగా ఉండండి

**ధాన్యం కొనుగోలులో ప్రత్యేక శ్రద్ధ**
**జిల్లాలో ఇప్పటివరకు 10,530 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 30 (జనం సాక్షి):** ప్రతి సీజన్లో ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని.. రైతులకి ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం హవేలీఘనపూర్ మండలం శాలిపేట్ గ్రామంలోని ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్‌తో కలిసి కలెక్టర్ పరిశీ లించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... జిల్లాలో ఇప్ప టివరకు జిల్లాలో10, 530 మెట్రిక్ టన్నుల ధాన్యం. కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఆరుగాలం శ్రమించి రైతులు పండి ంచిన పంట నష్టం కాకుండా... అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి.. ధాన్యం కొనుగోలును వేగవంతం మిగతా9లో



## ఎద్దులగూడెంలో పౌర హక్కుల దినోత్సవం

**మల్దకల్ అక్టోబర్ 30 (జనంసాక్షి)**

మండల పరిధిలోని ఎద్దులగూడెం గ్రామంలో గురువారము పౌర హక్కుల దినోత్సవం జరుపుకున్నారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవితేజ హాజరై మాట్లాడుతూ గ్రామంలో అందరూ కలిసిమెలిసి జీవించాలని కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు విద్యతో అంటరానితనం,రెండు గ్లాసుల పద్ధతి,దేవాలయ ప్రవేశం, వెట్టి చాకిరి నిర్మూలన వాటిని అరికట్టవచ్చు అన్నారు. కార్యక్రమంలో జిపిఓ రఘుపతి,గ్రామస్తులు రంగస్వామి గౌడ్,మల్లికార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మిగతా శాఖల అధికారులు హాజరు కాకుండా గైర్హాజర్ కాలేదు.

## రిటైర్డ్ ఉపాధ్యాయులు సయ్యద్ రఫీయోద్దీన్ మృతి

**నాగర్ కర్నూల్, అక్టోబర్ 30(జనంసాక్షి):**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, పి ఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం సీనియర్ నాయకులు సయ్యద్ రఫీ యొద్దిన్ మధ్యాహ్నం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గుండె సంబంధిత ఆపరేషన్ తర్వాత చికిత్స పొందుతూ మృతి చెందారు. సయ్యద్ రఫీ యుద్దీన్ ఉపాధ్యాయ సంఘంలో చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మదర్సా ఇస్లామీయ ఫజల్ ఉల్ ఉలూం పాఠశాల ప్రధాన కార్యదర్శి గా కొనసాగుతున్నారు. నాగర్ కర్నూల్ వక్ఫ్ బోర్డు కార్యదర్శిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన మృతి పట్ల పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యా అభిమానులు, విద్యార్థులు ఆయన కుటుంబానికి సంతాపం తెలిపారు.

## 30 పడకల ఆసుపత్రి నిర్మాణం వేగంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 30 జనంసాక్షి**

పెబ్బేరు మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులు శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతనంగా నిర్మిస్తున్న ముప్పై పడకల ఆసుపత్రి స్థలం తో పాటు నిర్మాణ మ్యాప్ ను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. నూతన భవన నిర్మాణ పనులు చేపడుతున్న నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పక్కన ఉన్న భవనాల్లోకి తరలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి వేగంగా భవన నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ వైద్యాధికారులతో మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, టీబీ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్ వివరాలను హెల్త్ యాప్‌లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఇతర వైద్యాధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.









**విద్యార్థులు కొత్త నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి**

విద్యార్థులు నిత్యం క్రమశిక్షణ పాటిస్తూ ఏదో ఒక కొత్త నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ఉన్నత స్థాయికి చేరి తర్వాతి తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలికల పాలి టెక్నిక్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు కలెక్టర్ ఘన స్వాగతం పలికి కళాశాలలోకి ఆహ్వానించారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ కళాశాలలోని తరగతి గదులు, ల్యాబ్ లు సహా ఇతర సదుపా యాలను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బం దిని ఆరా తీశారు. బోధన సౌకర్యాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల గురించి అధ్యాపకులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ఆవరణలో నిర్మితమైన హాస్టల్ భవనాన్ని సందర్శించి అందులో విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. రెండు మూడు రోజుల్లో హాస్టల్ భవనాన్ని ప్రారంభించి విద్యా ర్థులకు వసతి కల్పించే విధంగా అన్ని సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్టల్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం క్రమశిక్షణ పాటిస్తూ ఏదో ఒక కొత్త నైపుణ్యాన్ని పెంపొందిం చుకొని, ఉన్నత స్థాయికి చేరి తర్వాతి తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, కాబట్టి విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థుల కు ఈ దశ ఎంతో కీలకమని ఇప్పుడు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయిల్లో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని ఆ దిశగా చదువుకోవాలన్నారు. గతంలో హాస్టల్ విషయంలో ఇబ్బంది ఉండేదని, ఇప్పుడు ఇక్కడే వసతి గృహం కూడా ప్రారంభం కాబోతోందని తెలియజేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడ వచ్చి చదువుకునే విద్యార్థులకు ఈ కళాశాల ఆహ్లాదకర వాతావరణాన్ని అందించే విధంగా కాపాడుకోవాలన్నారు. కలెక్టర్ కళాశాల సందర్శనకు వచ్చిన సందర్భంగా సిబ్బంది కలెక్టర్ని శాలువాతో సత్కరించి మొమెంటో అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ జయచంద్ర, అసిస్టెంట్ బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆంజనేయులు, మునిసిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కృషితో ప్రగతి పథంలో వనపర్తి పట్టణం

### మాజీ కౌన్సిలర్ పద్మ పరుశురాం

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 30 జనంసాక్షి**

వనపర్తి స్థానిక శాసనసభ్యులు తూడి మెఘా రెడ్డి కృషితో రూ.18.75 కోట్ల నిధులు మంజూరీ, వల్ల వార్డుల అభివృద్ధి కావడం జరిగిందని, 4వ వార్డు మాజి కౌన్సిలర్ పద్మ పరుశురాం అన్నారు. ఈ సందర్భంగా గడిచిన ఏడాదిన్నర కాలంలో నాలుగో వార్డు అభివృద్ధి కోసం ఎమ్మెల్యే. తూడి మేఘా రెడ్డి, టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా రూ. 1 కోటి నిధులు మంజూరికీ కృషి చేశారని పేర్కొన్నారు.

అందుకు సంబంధించిన పనులు దాదాపు 90శాతం పూర్తి కావడం జరిగిందని తెలిపారు. నాలుగో వార్డ్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రత్యేకంగా మరో రూ. 50 లక్షలు కేటాయిం చినందుకు వార్డు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.నల్లచెరువు మినీ ట్యాంక్ బండ్ పైన ప్రజల అవసరం నిమిత్తం రూ.30 లక్షల వ్యయంతో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజల కోరిక మేరకు రూ. 20 లక్షలతో మరొక ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారని వివరించారు. నల్లచెరువు మినీ ట్యాంక్ బండ్ పైన రూ. 20 లక్షలతో ఆర్చి నిర్మాణం ఏర్పాటు చేశారని తెలిపారు.క్యాంటీన్, పార్కులు సంబంధించిన డెవలప్మెంట్ కొరకు దాదాపు రూ. 1కోటి నుండి 2 కోట్ల రూపాయలతో చేపడుతానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిం దన్నారు. నరసింగాయపల్లెలో రూ.85 లక్షలతో 5 లక్షల లీటర్ల వ్యయం గల వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయడం జరిగిందని పేర్కొన్నారు.

శ్రీ శివాం జనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కోసం రూ. 50 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అప్పాయిపల్లి డబుల్ బెడ్ రూమ్ దగ్గర ఉంటున్న ప్రజలకు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతుంటే స్పందించిన ఎమ్మెల్యే రూ.4 కోట్లతో సీసీ రోడ్లు నిర్మాణాలు చేపట్టడం జరిగిందని అన్నారు.

పీజీ కళాశాల ప్రహరీ గోడ, సీసి రోడ్డు నిర్మాణానికి రూ.95 లక్షలు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

అసంపూర్తిగా ఉన్న స్టేడియంను వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కావాల్సిన వసతులు ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే మేఘా రెడ్డి హామీ ఇవ్వడం జరిగిం దని పేర్కొన్నారు. ప్రభుత్వ మాత శిశు సంరక్షణ కేంద్రానికి బెడ్లు సరిపో వటం లేదని 300 పడకల ఆసుపత్రిని నిర్మాణం చేసి త్వరలో విని యోగం తీసుకురానున్నారని తెలిపారు.

గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న అప్పాయిపల్లి దగ్గర ఆర్టిఏ ఆఫీసు మంజూరి కోసం సంబంధిత శాఖ మంత్రిని ఎమ్మెల్యే కలిసి దానికి సంబంధించిన పూర్తి ఎస్టిమేట్ తయారు చేసుకొని త్వరలో వాటి పనులు ప్రారంభిస్తామని తెలియ జేయడం జరిగిందన్నారు.

బాలనగర్ ప్రాంత ప్రజల కోరిక మేరకు అక్కడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నిర్మించాలని కార్యాచరణ రూపొందించడం జరిగిందని వివరించారు. ప్రజల యొక్క జీవన విధానాలు పెంపొందించడానికి హైదరాబాద్ రోడ్డు అభివృద్ధి కోసం రూ. కోట్లా రూపాయలుతో వనపర్తి పట్టణాన్ని ప్రగతి పథంలో అభివృద్ధి పరిచేందుకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, అందుకు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొడ్డుపల్లి పద్మ పరుశురాం కృతజ్ఞతలు తెలిపారు.



# ఆయుధాల సంరక్షణ ప్రతి పోలీసు బాధ్యత : ఎస్పీ

**వనపర్తి సాయుధ దళ పోలీసు కార్యాలయంలో వార్షిక ఆయుధాల తనిఖీ నిర్వహించిన తనిఖీ బృందం**

**డిజిపి కార్యాలయం బృందం ఆధ్వర్యంలో సమగ్ర పరిశీలన**

**ఆయుధాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన తనిఖీ బృందం**

**ఆయుధాల భద్రత, శిక్షణ, నిర్వహణలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 30 (జనంసాక్షి)**

ఆయుధాల తనిఖీ చట్టం ప్రకారం, వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం హైదరాబాద్ డిజిపి కార్యాలయం నుండి వచ్చిన డీఎస్పీ, శ్రీనివాసులు, ఆయుధాల తనిఖీ బృందం వనపర్తి జిల్లా సాయుధ దళ పోలీసు కార్యాలయంలోని ఆయుధాలను సమగ్రంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ఆయుధాల సంరక్షణ, రికార్డుల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు,ఆయుధాల వినియోగ విధానాలను బృందం క్షుణ్ణంగా పరిశీలించి, డీఎస్పీ,శ్రీనివాసులు,ఆయుధాల వివరాలు, రికార్డులు,భద్రతా చర్యలపై తనిఖీ వివరణ తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆయుధాల భద్రత పట్ల ప్రతి సిబ్బంది అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఆయుధాల సంరక్షణ, వినియోగం విషయంలో చట్టపరమైన నిబంధనలు, భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి సిబ్బంది తన విధుల్లో క్రమశిక్షణ,సమయపాలన, బాధ్యతాభావంతో వ్యవహరించటం ద్వారా మాత్రమే పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరుగుతుందన్నారు. ఈ స్థాయి క్రమశిక్షణ, నిబద్ధత కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ అదనపు ఎస్పీ,వీరారెడ్డి,ఆయుధాల తనిఖీ బృందం అధికారి, ఏ ఆర్ డిఎస్పీ,శ్రీనివాసులు, వనపర్తి రిజర్వ్ ఇన్స్పెక్టర్లు,అప్పలనాయుడు, శ్రీనివాస్,తనిఖీ బృందం సిబ్బంది,ఏ ఆర్ ఎస్సై,రహమాన్, హెడ్ కానిస్టేబుళ్లు, వెంకట అప్పారావు,అరవింద్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశ ఐక్యతకు ప్రతీకగా రన్ ఫర్ యూనిటీ 2కె రన్ కార్యక్రమం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

31న 2కె రన్ విజయవంతం చేద్దాం - సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆలోచనలను స్మరించుకుంటూ, దేశ ఐక్యతకు ప్రతీకగా ప్రతి ఒక్కరూ రన్ ఫర్ యూనిటీ 2కె రన్ లో పాల్గొని జాతీయ ఐక్యతకు అంకితభావాన్ని చాటాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 21 నుండి 31వ తేదీ వరకు వనపర్తి జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించి జాతీయ ఐక్యత దినోత్సవం (అక్టోబర్ 31)ను పురస్కరించుకొని సర్దార్ వల్లభయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ 2%ఖ% రన్ ఉదయం 7:00 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి ఎకో పార్క్ వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో యువత, ప్రజా ప్రతినిధులు సామాజికవేత్తలు,కవులు కళాకారులు, వివిధ రంగాల ప్రముఖులు,వివిధశాఖల అధికారులు, సిబ్బంది ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని జిల్లా ఎస్పీ కోరారు.



## మొంథా తుఫాను ప్రభావంతో వరి పంటకు తీవ్ర నష్టం

**- ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్**

**రేవల్లి, అక్టోబర్ 30 (జనంసాక్షి)**

గోపాల్ పేట మండల కేంద్రంలో అకాల వర్షాలు, మొంథా తుఫాను ప్రభావంతో నేలకు ఒరిగిన వరి పంటను గోపాల్ పేట మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని తాడిపర్తి, వివిధ గ్రామాలలో ఎటు చూసినా మొంథా తుఫాను కారణంగా వరి పంటకు పూర్తిగా నష్టం జరిగింది. వడ్లు చేతికొచ్చే పరిస్థితి లేదని అన్నారు. కావున తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. పేద మధ్యతరగతి రైతంగానికి ప్రతి ఎకరాకు 15వేల రూపాయలు పంట నష్టపరిహారం అందిస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ స్కీమును అమలు చేయడం లేదని అన్నారు. నష్టం జరిగిన ప్రతి రైతుకు కనీసం 10,000 రూపాయలు ఒక ఎకరాకు చిట్టచివరి ప్రతి రైతుకు నష్టపరిహారం అందే వరకు భారతీయ జనతా పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని గోపాల్ పేట మండల బిజెపి అధ్యక్షులు పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డి, మండల ఇన్చార్జి బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరి మధు యాదవ్ అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు రేవల్లి మండల ఇన్చార్జి గంధం ప్రవీణ్ కుమార్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాలిదాసు సురేష్ గౌడ్, మండల కోశాధికారి అనురాగ్, మండల మాజీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు ధర్మేందర్, మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లిహిల్స్ ఉపఎన్నికల ప్రచారములో దూసుకెళ్తున్న వనపర్తి శ్రేణులు

**- మాగంటి. సునీత గెలుపుకోసం శ్రమిస్తున్న శ్రేణులు**

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 30 జనంసాక్షి**



మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో రహ్మత్ నగర్ డివిజన్లో 152బూతు నుండి 160బూతు ఇంచార్జీలుగా ఉంటూ స్థానిక నాయకుల సమన్వయం చేస్తూ వనపర్తి బిఆరెస్ నాయకులు, ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు.

23 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను గుర్తుచేస్తూ ఆరు గ్యారంటీలు అయిన మహిళలకు 2500,ఆసరా పింఛన్లు 4000, ఆటో కార్మికులకు15000,కళ్యాణ లక్ష్మీలో తులం బంగారం, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా భరోసా విద్యార్థినులకు స్కూటీలు రైతులకు రైతు భరోసా, రుణ మాఫీ, వంటి పథకాలు ఇవ్వకుండా హరిగోస పెడుతున్నారని వివరించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత మంచినీళ్ళు, కరెంట్ రావడం లేదని రోడ్లు అధ్వానంగా తయారు అయినాయని మళ్ళీ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే కె.సి.ఆర్.ని గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని మాగంటి.సునీత గెలుపు ఖాయం అని శ్రేణులు ధీమా వ్యక్తం చేశారు. మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మాజీ మార్కెట్ ఛైర్మెన్ లక్ష్మారెడ్డి, మాజీ జెడ్.పి.టి.సి బోర్ల.భీమయ్య,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, జిల్లా ఎస్.టి.సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం, ధర్మా నాయక్,మండల యువత అధ్యక్షులు చిట్యాల.రాము,పాతపల్లి.గోవిందు,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి,బొల్లారం.నారాయణ,మాజీ సర్పంచ్ రాధాకృష్ణ,లోకేష్,శంకర్ నాయక్,కృష్ణ నాయక్,జయరాములు, గోవిందు నాయక్,గోపి,బాలరాజు పాల్గొన్నారు.

## వరద తాకిడికి జాతీయ రహదారి ధ్వంసం



**ఉప్పునుంతల జనం సాక్షి :** గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని భారీ వర్షాలకు ఉప్పునుంతల మండలం లతీపూర్ పరిధిలోని శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి తీవ్ర నష్టానికి గురైంది. డిండి వాగు ఉప్పొంగి ప్రవహించడంతో వరద తాకిడికి రహదారికి కోత ఏర్పడి కల్వర్టు పూర్తిగా తెగిపోయింది. ఫలితంగా రెండు వైపులా వాహన రాకపోకలు త్రివుర అంతరాయం ఏర్పడింది అధికారులు, పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితి ని సమీక్షించారు. రహదారి పునరుద్ధరణ పనులు ప్రారంభించగా, ప్రయాణి కులు ప్రత్యామ్నాయ మార్గాలపై వెళ్ళాలని అధికారులు ప్రయాణికులకు సూచించారు.

## తుఫాన్ ద్వారా నష్టపోయిన పంట నష్టం నమోదు



**మండల వ్యవసాయ అధికారి రమేష్**

**ఉప్పునుంతల జనం సాక్షి :** మొంథా తుఫాన్ ప్రభావంతో రైతుల పంట పొలాలు అక్కడక్కడ దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ ఆధ్వర్యంలో అధికారులు గురువారం సూర్య తండా, వెల్టూరు, లక్ష్మాపూర్, మామిళ్ళపల్లి వంటి పలు గ్రామాల్లో పత్తి, వేరుశెనగ, వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. నష్టం వాటిల్లిన పంటలను రైతులతో కలిసి పంట నష్టం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ పంట నష్టం నమోదు పారదర్శకంగా జరుగుతుంది. రైతులు తమ పొలాల్లో నిలిచిన నీటిని తొలగించుకోవాలని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పిరటోనిపల్లి క్లస్టర్ ఏఈఓ సుమతి, వెల్టూరు ఏఈఓ చిన్న నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు కలుషితం కాకుండా చర్యలు

**న్యాల్ కల్, అక్టోబర్ 30, (జనం సాక్షి) :** మిషన్ భగీరథ, మోటర్ బోరు బావుల ద్వారా తాగునీటిని అందించే ట్యాంకర్లను శుభ్రపరిచేందుకు మండల ఎంపీఓ సౌజన్య ఆదేశం మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టి సారించారు. కురుస్తున్న వర్షాలు, పైప్‌లైన్ లీకేజీలు, తదితర సమస్యలతో త్రాగునీరు శుభ్రత లోపించి, స్థానిక ప్రజానికం రోగాల బారిన పడకుండా చర్యలు చేపట్టారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ఎస్సీ కాలనీలో గురు వారం గ్రామ పంచాయతీ కార్మికుల సిబ్బందితో మినీ ట్యాంకర్లలో పేరుకు పోయిన చెత్తా, చెదారం, మురుగును తొలగించి.. బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయించారు. మరో రెండు, మూడు రోజుల్లో గ్రామం, గ్రామ పరిధిలోని తండాలోని ఊపరితల, మినీ టెంకర్లను శుభ్రం చేయనున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.





## వైద్యం అందక మూగజీవాల మృత్యువాత

**న్యాల్ కల్, అక్టోబర్ 30, (జనం సాక్షి) :** మూగజీవాలకు సకాలంలో వైద్యం అం దక తరచుగా మృత్యువాత పడుతున్నాయని మండలంలోని హదునూర్ గ్రామా నికి చెందిన పలువురు రైతులు, పాడి రైతులు వాపోయారు. గత కొన్ని నెలలుగా పశు వైద్య ఉపకేంద్రానికి ప్రత్యేకంగా వైద్యాధికారి లేకపోవడం, ఇన్చార్జిగా ఉన్న వైద్యాధికారి సకాలంలో రాకపోవడం, తదితర కారణాలతో.. సకాలంలో మూగ జీవాలకు వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయని, ఆర్థికంగా, మానసి కంగా నష్టపోతున్నామని పాడి రైతులు వాపోతున్నారు. స్థానిక ఉప కేంద్రానికి ప్రత్యేకంగా వైద్యాధికారిని నియమించి.. పశువులకు ఎల్లవేళలా వైద్యం అందేలా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని స్థానిక పశుపోషకులు శివారెడ్డి, నరేష్, జగదంబారావు, రాజు, బసిరెడ్డి, తదితరులు తెలిపారు.

## తాగునీటి సరఫరా పరిశీలించిన డిపివో



**చిలప్ చేడ్,30అక్టోబర్ జనంసాక్షి :** మండల కేంద్రమైన చిలప్ చేడ్ గ్రామ పంచాయతీని డిపివో యాదయ్య సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామంలోని పారిశుధ్యం, తాగు నీటి సరఫరా, ప్లాంటేషన్,గ్రామ పంచాయతీ రికార్డ్సలను పరిశీలించారు. గ్రామంలో నూతన ఎంపిడిఓ ప్రవీణ్ తో పర్యటించి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. తదనంతరం మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్,ఎంపీఓ తిరుపతి, పంచాయతీ కార్యదర్శులు కృష్ణ,జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**చిలప్ చెడ్ అక్టోబర్ 30 (జనం సాక్షి) :** మండలంలో సిఆర్పి రమాదేవి అధ్యక్షతన ఉల్లాస్ ఆర్థిక అక్షరాస్యత పై ప్రతి ఒక్కరు మహిళలు చదవగలగాలి రాయగలగాలి అనే శిక్షణా ఇవ్వడం జరిగింది. ఆమె మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాలలోని మహిళా సంఘాల్లోని మహిళలు ప్రతి ఒక్కరూ అక్షరాసులై ఉండాలి సంఘంలోని ప్రతి ఒక్క మహిళకు ఆర్థిక లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని 14 గ్రామ సంఘ ఓబి లకు వివో ఏలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి రమాదేవి సరస్వతి మండల సమైక్య అధ్యక్షురాలు కె మామత,కార్యధర్శి బి అంజలి, సీసీ లు వెంకటలక్ష్మి,శ్రీకాంత్, విజయలక్ష్మి, అకౌంటెంట్ మానస,14 గ్రామ సంఘాల ఓబీలు విఓఏలు వీరమని, భాగయ్య,సరిత,మంగ,రేణుక,రమణి,సమావేశంలో పాల్గొన్నారు.



# ప్రజలు సహకరిస్తే క్షయ వ్యాధి నివారణ సులభం

**గంగారంలో క్షయ వ్యాధి నిర్ధారణ ప్రత్యేక శిబిరం, లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టీ.ప్రసన్న**



**నాగర్ కర్నూల్, అక్టోబర్ 30(జనంసాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాను సారం లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గురువారం నాడు గంగారం గ్రామంలో నిర్వహిస్తున్న క్షయ వ్యాధి నిర్ధారణ ప్రత్యేక శిబిరాన్ని వైద్యాధికారి డాక్టర్ టి. ప్రసన్న ప్రారంభించారు. ఆమె మాట్లా డుతూ రెండు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గడం, ఆకలి మందగించడం పలు వ్యాధి లక్ష ణాలతో ఉన్నవారిని ప్రత్యేకంగా తెమడ పరీక్షలు, ఎక్స్ -రే పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధి నిర్ధా రణ చేయడం సులభమని అన్నారు. బిజినపల్లి మండల పరిధిలోని గంగారం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరంలో గురువారం నాడు ప్రత్యేక టి.బి. రోగనిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. భారతీయ స్టేట్ బ్యాంక్ వారి నిధులతో భవిష్య భారత్ వారి ఆధ్వర్యంలో టీవీ స్క్రీనింగ్ పరీక్షలు వైద్య సిబ్బంది నిర్వహించారు. శిబిరంలో 116 మందిని సాధారణ పరీక్షలతో పాటు ప్రత్యేక పరీక్షలు నిర్వహించగా అనుమానిత 32 మంది తేమడ పరీక్షలు పంపారు. అనుమానిత రోగులం దరికీ ప్రత్యేకంగా ఎక్స్-రేలు తీశారు. ఈ కార్యక్ర మంలో వైద్యులు డాక్టర్ తేజస్విని, డాక్టర్ పవన్ కుమార్, ఆరోగ్య కార్యకర్తలు జి. నగేష్, జాకియా బేగం, వైద్యసిబ్బంది సాజిద్ అలీ, ఆమన్, చందు, ఖలీల్, ఆశా కార్యకర్తలు, వివిధ గిరిజన తండా రోగులు పాల్గొన్నారు.

# వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యత దెబ్బతీసే రాజకీయ కుట్ర

**- మాలలను మోసగించిన కాంగ్రెస్ - మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్**



**సంగారెడ్డి టౌన్ అక్టోబర్ 30 (జనం సాక్షి)** మాలలంటేనే కాంగ్రెస్ అంటేనే మాలలు, అనుకునే మమ్మల్ని, ఎస్సీ వర్గీకరణ పేరుతో గొంతు కోసిందని రేవంత్ రెడ్డి సర్కార్, దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదనిమాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. గురువారం సంగారెడ్డిలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనీసం ఏ విధమైనటువంటి శాస్త్రీయ డేటా లేకుండా 2011 గాలి లెక్కలు పట్టుకుని, అంత సడన్గా ఎస్సీ వర్గీకరణ చేయవలసిన అవసరం ఏం వచ్చిందని ఈ సందర్భంగా అయన ప్రశ్నిం చారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఏ పార్టీకి ఓటేయొద్దని, బిజెపికి మాత్రమే ఓటేయాలని బహిరంగంగా చెప్పిన ,ఎస్సీ వర్గీకరణ విషయంలో రేవంత్ రెడ్డి ఎందుకంత ఆత్రుత కనబరిచారో సమాధానం చెప్పాలన్నారు. దళితులకు రిజర్వేషన్ పేరుతో పడేసే ఎంగిలి మెతుకుల్లోనేనా వర్గీకరణ పేరుతో వాటా లు, సామాజిక న్యాయం మిగతా వాటికి అక్కర్లేదా అన్నారు.రేవంత్ రెడ్డి చంద్రబాబు అనుభవించే ముఖ్యమంత్రి పదవికి సామాజిక న్యాయం వర్తిం చదా అన్నారు. ఈ ఎస్సీ వర్గీకరణను పంజాబ్, హర్యానాలో మొట్ట మొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో అందోల్ మల్లేష్, బీరం సతీష్ కుమార్, బైండ్ల అశోక్ కుమార్, అనంతయ్య కామ ప్రభాకర్ రావు, బల్లెం లక్ష్మణ్, మిరియాల బాల శౌరి, మిరియాల చిన్నప్ప, దండు కుమార్ తోట దుర్గాప్రసాద్, కనికెళ్ళ నాని, నెల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీజేఐపై దాడి ఘటనలో కేసు నమోదు ఏదీ ?

**- 1న దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ - ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ**



**సంగారెడ్డి టౌన్ అక్టోబర్ 30 (జనం సాక్షి)** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై కోర్టులోనే దాడి జరిగి, 12 రోజులు గడుస్తున్నా నేటి వరకు నిందితుడిపై కేసు ఎందుకు నమోదు చేయలేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ప్రశ్నించారు, దీనిని నిరసిస్తూ, హైదరాబాద్‌లో నవంబరు 1న దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ చేపడుతున్నట్టు పేర్కొన్నారు. త్వరలో ఢిల్లీలోనూ నిరసన చేపడతామని ప్రకటించారు. గురువారం సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుడైన జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని దళిత జాతిపై జరిగిన దాడిగా భావిస్తున్నాం అని అన్నారు. ఈ దాడి చేసిన నిందితుడితో పాటు అతడి వెనుక ఉన్న శక్తులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అత్యున్నత స్థానంలోని దళితుడిపైనే దాడి జరిగితే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. గవాయ్ స్థానంలో అగ్రకులాలకు చెందిన వ్యక్తి ఉంటే పోలీసులు ఇలానే నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తారా, మానవ హక్కుల కమిషన్ ఎందుకు సుమోటోగా కేసు నమోదు చేయలేదు అని అన్నారు. దళితులు ఎంత ఉన్నతస్థానంలో ఉన్నప్పటికీ వివక్షకు గురి కాక తప్పదా అని ప్రశ్నించారు. చీఫ్ జస్టిస్‌పై దాడి జరిగి మూడు వారాలు గడుస్తున్న ఢిల్లీ పోలీసులు కేసు పెట్టలేదని, న్యాయ వ్యవస్థ సుమోటోగా తీసుకోకపోవడం బాధాకరమన్నారు. మానవ హక్కుల కమిషన్ కూడా స్పందించ లేదంటే దేశంలో దళితులకు రక్షణ లేదని రుజువుతుందన్నారు. జస్టిస్ గవాయ్ పై దాడి చేసిన వారు స్వేచ్ఛగా తిరుగుతున్నారని విశ్వాసాల పరంగా దాడి చేశాం అందుకు కట్టుబడి ఉన్నాం, అని చెబుతుండడం గర్హనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో సైకిల్ ర్యాలీ






**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 30 (జనం సాక్షి):** పోలీస్ అమరవీ రుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సైకిల్ ర్యాలీనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ సావర్కర్ చౌరస్తా, సత్యనారా యణ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా సాగి, చివరగా ఎస్పీ కార్యాలయం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి రోజు సైక్లింగ్ చేయడం వల్ల శరీర దృఢత్వం పెరగడమే కాకుండా మనసుకు ఉత్తేజం లభిస్తుందని అన్నారు. ఆరోగ్యంగా ఉంటే విధుల్లో మరింత సమర్థతతో రాణించవచ్చు అని తెలిపారు. పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశగా ఈ సైకిల్ ర్యాలీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినివ్వాలని ఎస్పీ పేర్కొన్నారు. అమరవీరుల సేవలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమలో పాల్గొన్న ప్రజలకు, విద్యార్థులకు, పోలీస్ సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ ర్యాలీలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, సీఐ శివశంకర్, ఆర్ఐ నరసింహ, ఎస్సైలు వెంకటేశ్వర్లు, నరేష్, శివశంకర్, శ్వేత, శిరీష, కృష్ణ చైతన్య, పిఈటీలు రమణ, యోగ సభ్యులు, విద్యార్థులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో సైకిల్ ర్యాలీ**

**మక్తల్, అక్టోబర్ 30 (జనంసాక్షి)**
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మక్తల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ సీఐ రామ్ లాల్ పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మక్తల్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, నల్లజనమ్మ అమ్మవారి టెంపుల్ దగ్గర ముగిసింది. ఈ సందర్భంగా యువత, విద్యార్థులు, చిన్నారులు, కృష్ణ ఎస్సై, మాగునూరు ఎస్సై, ఉట్కూర్ ఎస్సై, పోలీసులు సిబ్బంది, ప్రజలతో కలిసి సైక్లింగ్ చేస్తూ జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ నినాదాలుచేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు సైక్లింగ్ చేయడం వల్ల శరీర దృఢత్వం పెరగడమే కాకుండా మనసుకు ఉత్తేజం లభిస్తుంది అని ఆరోగ్యంగా ఉంటే విధుల్లో మరింత సమర్థతతో రాణించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ రెడ్డికి ఘన వీడ్కోలు





**- సత్కరించిన ఇంటర్ జిల్లా విద్యాధికారి, రాష్ట్ర జేఏసీ చైర్మన్**

**న్యాల్ కల్, అక్టోబర్ 30, (జనం సాక్షి) :**
మండలంలోని హదునూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తూ.. ఈ నెల 31న పదవి విరమణ పొందనున్న ప్రిన్సిపల్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. గురువారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభకు సంగారెడ్డి జిల్లా ఇంటర్ విద్యాధికారి ఆర్. గోవింద రామ్, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంటర్ ప్రత్యేకాధికారి కిషన్ చౌహాన్, తెలంగాణ రాష్ట్ర ఇంటర్ విద్య జేఏసి చైర్మన్ మధుసూదన్ రెడ్డి, తదితరులు హాజరై ప్రిన్సిపల్.. "విష్ణువర్ధన్ రెడ్డి - పరిశోధన" దంపతులకు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని వివిధ ప్రభుత్వ కళాశాలలకు చెందిన పలువురు ప్రిన్సిపల్స్ లు, కళాశాలలకు చెందిన లెక్చరర్లు హాజరై సత్కరించారు. దాదాపు 30 సంవత్సరాలుకు పైగా విద్యాభివృద్ధికి అందించిన సేవలను గుర్తిస్తూ.. పలువురు ప్రముఖులు, ప్రిన్సిపల్, లెక్చరర్లు కొనియాడారు. కళాశాలకు చెందిన సిబ్బందితో పాటు కళాశాల విద్యార్థినులు ఘనంగా సత్కరించారు. కళాశాల అభివృద్ధికి వారు చేసిన కృషిని గుర్తు చేస్తూ స్మరించుకున్నారు. కళాశాల సిబ్బంది సదాలక్ష్మి, అర్జున్, జగదీశ్వర్, శ్రీనివాస్, స్వర్ణలత, యాదగిరి, కవిరాజు, సోనీ, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం వార్షిక ప్రణాళికపై కలెక్టర్ సమీక్ష



**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 30 (జనం సాక్షి):**
పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు వార్షిక ప్రణాళిక తయారీపై గురువారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్‌తో కలిసి లైన్ డిఫార్ట్ మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా అనుకున్నట్లు సహజ సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తరించడం, రైతుల ఆదాయం, గ్రామీణ జీవనోపాధికి మద్దతు ఇస్తూ స్థిరమైన వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయాన్ని స్వీకరించడమే లక్ష్యంగా ప్రణాళికను రూపొందించాలన్నారు. అయితే జిల్లాలో ఆ పథకం అమలుకు సంబం ధిత శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన అన్ని పారామీటర్లు ఉండేలా చూసుకోవాలన్నారు. బేస్ లైన్ సర్వే లో పూర్తి వివరాలు నమో దు చేసి, వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఆయా శాఖల పురోగతికి సంబంధించి వార్షిక ప్రణాళికతో పాటు ఐదేళ్ల కోసం ముందస్తు సమగ్ర ప్రణాళికను కూడా తయారు చేయాలని ఆమె తెలిపారు.వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య, హార్టికల్చర్ శాఖల అధికారులు తమ తమ శాఖల పూర్తి వివరాలతో సమగ్ర ప్రణాళికతో పాటు డాక్యు మెంటరీ, అలాగే పీ పీ టీని తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆ పథకం నోడల్ అధికారి సాయి బాబా, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్, నాబార్డ్ జిల్లా మేనేజర్ షణ్ముఖ చారి, ఎల్‌డిఎం విజయ్ కుమార్, నీటిపారుదల శాఖ ఈ. ఈ. బ్రహ్మానందరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంట చేతికొచ్చే సమయంలో పొలంలో నీరు ఉండవద్దు

**- జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్**

**తూప్రాన్ అక్టోబర్30(జనం సాక్షి):**



వరి ధాన్యం చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలతో పొలాలలో నీరు ఉండకుండా చూడాలని జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ తెలిపారు జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ పంటల పరిశీలనలో భాగంగా జండా పల్లి గ్రామం తూప్రాన్ మండలంలో పంటలను పరిశీలిం చారు. రైతులకు వరి పంటలో ప్రస్తుతం తీసుకోవాల్సిన మెలకువలు గురించి విపులంగా తెలియజేసారు. అలాగే వివిధ పంటల సరళిని అడిగి తెలుసుకున్నారు. రాబోయే రబీ కాలంనకు కూడా విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విషయంలో రైతులు అధికారులు సలహాల తీసుకోని అధిక దిగుబడిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగామల్లు జెండాపల్లి రైతులు పాల్గొన్నారు.

## అయ్యప్పలు శబరిమలై దేవాలయం వరకు పాదయాత్ర



**తూప్రాన్ అక్టోబర్ 29 (జనం సాక్షి):**
తూప్రాన్ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి శబరిమలై అయ్యప్ప క్షేత్రానికి పాదయాత్రలో వెళ్తున్న తూప్రాన్‌కు చెందిన ఉప్పల శ్రీకాంత్ కనకరాజు శివ గౌడ్ మామిండ్ల యాదగిరి కొండల్ యాదవ్ సాయి, గణేష్‌లకు కుటుంబీకులు బంధుమిత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించి సాగనంపారు. పాదయాత్రలో ఎలాంటి ఆటకం కలగకుండా ఉండాలని అయ్యప్ప స్వామి దీవించాలని కోరుతున్నట్లు బంధువులు దీవించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు బంధువులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి



**చిన్న శంకరంపేట్ అక్టోబర్ 30 (జనం సాక్షి)**
మండలంలోని చందంపేట్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త తోపుల ఈశ్వరయ్య గురువారం ఉదయం 3.30 నిమిషాలకు మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న లిబీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి 5000/- రూపాయల ఆర్థిక సహాయం స్థానిక నాయకులు ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరణ

**పాపన్నపేట, అక్టోబర్ 30 (జనంసాక్షి):**



పాపన్నపేట డిసిసిబి మేనేజర్‌గా బి.దీపక్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన సిర్గాపూర్ నుండి ఇక్కడకు రాగా.. ఇక్కడ పనిచేసిన మేనేజర్ కిషన్ నారాయణఖేడ్‌కు బదిలీపై వెళ్లారు.



## మారథాన్‌లో పాల్గొనండి : ఎస్సై

**వీపనగండ్ల, అక్టోబర్ 30 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో నేడు స్థానిక ఎస్సై కే రాణి ఆధ్వర్యంలో 2 కే రన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై కే. రాణి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో 2కె రన్ నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. మారథాన్ పాల్గొనడం వలన ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కేంద్రం నుండి మారథాన్ ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ నాయకులు పత్రిక విలేకరులు యువకులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఎస్సై కే. రాణి అన్నారు.

## బాధితులకు భరోసా కల్పించిన ఎంపీడీవో ఎంఆర్ఓ



**ఉప్పునుంతల జనం సాక్షి :** గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఉప్పునుంతల మండల కేంద్రంలోని మద్దెమోనిపంపు కాలనిలో ముంపుకు గురైన ఇండ్లను ఉప్పునుంతల తాసిల్దార్ అద్దంకి సునీత మండల పరిషత్ అధికారి ఎడ్ల వరుణ్ తేజ్ గురువారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాధితుల సమస్యలు అడిగే తెలుసుకొని భరోసా కల్పించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని వారు పరిశీలించారు. వెంటనే శానిటేషన్ పనులు చేపట్టాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కపాస్ కిసాన్ యాప్‌ను తొలగించాలి

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో**



**చేర్యాల అక్టోబర్ 30 (జనంసాక్షి) :** పత్తి రైతులను ఇబ్బందులకు గురి చేసే కపాస్ కిసాన్ యాప్ ను వెంటనే తొలగించి సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ను వేగవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వము సిసిఐ పత్తి కొనుగోళ్లలో కపాస్ కిసాన్ యాప్‌ను ప్రవేశపెట్టి స్లాట్ బుకింగ్ చేసుకుని సిసిఐ కేంద్రానికి రావాలనే పద్ధతిని కొత్తగా తెచ్చిందని, దీనివల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఈ కపాస్ కిసాన్ యాప్ స్లాట్ బుకింగ్ పద్ధతిని తొలగించాలని గురువారం రోజున చేర్యాల తహసిల్దార్ దిలీప్ నాయక్ కి తెలంగాణ రైతు సంఘం చేర్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో మెమోరండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల పత్తి పంట తడిసి రైతులకు అత్యధికంగా నష్టం వాటిల్లిందని ప్రతిరోజు వర్షాలు కురుస్తున్నాయని ఈ పరిస్థితుల్లో పత్తి కొనుగోల్ల లో తేమ శాతాన్ని 20 వరకు పెంచి పత్తి కొనుగోలు ముమ్మరం చేయాలని, ఎంతో పెట్టుబడి పెట్టి, శ్రమ కోర్చి పత్తి పంటను పండించిన రైతులను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో పత్తి రైతులను ఏకం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామని, పత్తి రైతుల పోరాటాలకు రైతులందరూ పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు ఆముదాల నర్సిరెడ్డి, కాశెట్టి ఆంజనేయులు, పాల నర్సింలు, కత్తుల నర్సిరెడ్డి, నారాయణ, కడారి నరేష్ పాల్గొన్నారు.

# గోమాత పూజతో సకల సౌభాగ్యం

**అఖిలభారత అయ్యప్ప దీక్ష డా.జిల్లాఅధ్యక్షులు కాకర్ల భీమయ్య**



**నారాయణపేట జిల్లా అక్టోబర్ 30(జనం సాక్షి):**
గోమాతలో సకల దేవతలు కొలువై ఉంటాయని గోమా తను పూజిస్తే సకల సౌభాగ్యం సిద్ధిస్తాయని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి నారాయణపేట జిల్లా అధ్యక్షులు డాక్టరేట్ కాకర్ల భీమయ్య అన్నారు.

గురు వారం నారాయణ పేట పట్టణంలోని మూడో వార్డు సింగర్ బేస్ ఆంజనేయ స్వామి దేవాల యం దగ్గర గో పాష్టమి సంద ర్భంగా రైతులతో కలిసి ఆయ న గోమాతకు పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆంజనే య స్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూ జలు నిర్వహించిన అనం తరం గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పిండివం టలను నైవేద్యంగా గోమాతకు సమర్పించారు. ఈ సందర్భం గా ఆయ న మాట్లాడుతూ గో గోపాష్టమి సందర్భంగా గోవు లకు పూజించడంతో శ్రీకృష్ణుని అనుగ్రహం కలు గుతుందని అన్నారు. పూర్వము గోమా తలకు ఆరాధ్య దైవంగా భావించే శ్రీకృష్ణునికి గోమాతలను పూజించడం వల్ల గోకులంలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించడం జరిగిందని తెలిపారు. రైతులకు గోమాతకు పూజలు నిర్వహిస్తే అష్టైశ్వర్యా లు కలుగుతాయని అన్నారు. అనంతరంరైతులతో కలిసి దేవాలయం చుట్టూ గోమాత తో ప్రదక్షిణాలు గోమాతకు నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమం లో భారతీయ కిసాన్ సంగ్ ఉపాధ్యక్షు తంగా ఈశ్వ ర్ సంఘం సభ్యులు జంగిటి శ్రీనివాస్ కాత్రే నరసి ంహులు తాడేపల్లి రవి వెంకటప్ప రఘు పూలమేని రవి బి రఘు జింగిటి రాము అంజి లతోపాటు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి ఎంబిబిఎస్ సీటు

**- చదువుకుంటా ఆర్థిక సహాయం చేయండి**



**మఖ్తల్, అక్టోబర్ 30 (జనంసాక్షి)**
మక్తల్ మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఆదివాసి ఏకాలవ్య బిడ్డ సిల్మార్తి ఇంధుకి ప్రతిమ ప్రైవేట్ మెడికల్ కళాశాల వరంగల్‌లో ఎంబిబిఎస్ ప్రథమ సంవత్సరం సీటు లభించింది. దీంతో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం ఫీజు 1,20,000 రూపాయలు చెల్లించే ఆర్థిక స్తోమత లేకపోవడంతో దాతల సహయం చేయాలని అభ్యర్థి చేసుకున్నారు. ఇందూ తల్లిదండ్రులు రాధిక, చెన్నప్ప లకు ముగ్గురు అమ్మాయిలు. వీరిని తల్లిదండ్రులు కూలి పని చేసుకుంటూ చదివించారు. వీరికి వ్యవసాయ భూములు ఎలాంటి ఆస్తులు లేవు. చిన్న ఇంట్లో ఉంటూ ముగ్గురు పిల్లలను గురుకులంలో చదివిస్తు న్నాడు. ఇందూ పదో తరగతి లో 9.5, ఇంటర్‌లో 950 మార్కులు సాధించింది. నీట్ లో లాంగ్ టర్మ్ కోచింగ్ వరకు ప్రభుత్వ గురుకుల కళాశాలలో చదువుకుంది. చదవాలన్న సరస్వతీ పుత్రిక ఇందు కు సరస్వతీ పుత్రిక ఎందుకు ఆర్థిక పరిస్థితి లేక కూలి పనికి వెళుతుంది. ఎవరైనా దాతలు ముందు కు వచ్చి ఎంబీబీఎస్ చదువుకు పూర్తి సహకారం చేయాలని ఇందు వేడుకుంటుంది. చదువుకు పూర్తి సహకారం చేయాలని వేడుకుం టుంది. దాతలు ఆర్థిక సహాయం చేయాలనుకుంటే 95536 28001, 6305646827, 9059999510 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.



## అవినీతి నిర్మూలనపై అవగాహన

**పాపన్నపేట, అక్టోబర్ 30 (జనంసాక్షి):**
సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం అక్టోబర్ 31 పురస్కరించుకుని అవినీతి నిరోధక వారో త్సవాలు నిర్వహించారు. గురువారం పాపన్న పేటలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వేదకుమార్ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా బ్యాంక్ మేనే జర్ మాట్లాడుతూ..లంచం ఇవ్వడం, తీసుకో వడం సరికాదని,ప్రభుత్వ కార్యాలయాల్లో ఎక్కడైనా లంచం అడిగినచో న్యాయం కోసం ఫిర్యాదు చేయవచ్చాన్నారు. ఫీల్డ్ ఆఫీసర్ వర్షిణి,హాశం తదితరులు పాల్గొన్నారు.

## కుండపోత వర్షానికి కూలిన ఇల్లు, రాత్రంతా జాగారం

**- ప్రభుత్వం ఆదుకోవాలని వృద్ధురాలి వేడుకోలు**

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 30 :** సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణం మొండిచింత కాలనీలో బుధవారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి ఓ వృద్ధురాలి ఇల్లుకూలి నిలువ నీడ లేకుండా పోయింది. ఇంట్లో ఒంటరిగా ఉంటున్న నిమ్మల లక్ష్మి నిరుపేద కుటుంబం, వచ్చే పెన్షన్‌తోనే జీవితాన్ని వెళ్లదీస్తుంది. నిన్న కురిసిన వర్షానికి ఇల్లుకూలి బియ్యం,వంట సరుకులు మట్టిలో కలిసిపోయి, కనీసం తినడానికి వండుకున్న అన్నం మట్టిపాలు కావడంతో రాత్రంతా అన్నం లేక, నిద్రలేక కన్నీరు పెట్టుకుంటూ జాగారం చేసింది.ఆ వృద్ధురాలు నిమ్మల లక్ష్మి రెండు చేతులు జోడించి అయ్యా నన్ను ఆదుకోండి అంటూ ప్రభుత్వాన్ని, అధికారులను,దాతలను వేడుకుంటుంది.



# తాగునీటి సమస్య రాకుండా చూడాలి



## - పటిష్ట కార్యచరణ చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 30 (జనం సాక్షి):** మిషన్ భగీరథ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ మిషన్ భగీరథ తాగునీటి సమస్యను త్వరితగతిన పరిష్కరిం చేయాలని, పనిచేయని మోటార్లను వెంటనే రిపేర్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మిషన్ భగీరథ అధికారులను ఆదేశిం చారు. హవేలీ గన్పూర్ మండలం జక్కన్నపేట్ గ్రామంలోని మిషన్ భగీరథ పంప్ హౌస్ ను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ముందుగా జక్కన్నపేట ఇంటర్మీడియట్ పంప్ స్టేషన్లో పనిచేయని మోటార్లను పరిశీలించారు. వెంటనే మరమ్మతులు చేసి సాధ్యమైనంత త్వరగా మిషన్ భగీరథ నీళ్లు 35 గ్రామాలకు పంపించాలని అప్పటి వరకు తాత్కాలికంగా లోకల్ సోర్సెస్ ద్వారా అన్ని గ్రామాలలో మంచినీళ్లు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పెద్దిరెడ్డి పేట నుండి జక్కన్నపేట ఇంటర్మీడియట్ పంప్ హౌస్‌కి నీరు సరఫరా అవుతుందని, అక్కడినుండి 35 గ్రామాలకు నీటి సరఫరా జరుగుతుందని, 75 హెచ్పి మోటార్స్ రెండు కాలిపోవడం వల్ల గత వారం రోజుల నుండి నీటి సరఫరా నిలిచిపోయిందని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామాల్లో ఉన్న నీటి వనరుల నుండి సరఫరా చేయ డం జరుగుతుందని అన్నారు. యుద్ధ ప్రాతి పదికన మోటార్లు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. మోటార్ల మరమ్మతులకు సమయం పడుతున్న సంద ర్భంలో తాత్కాలిక మోటార్లు తెప్పించి బిగించి రేపు మధ్యాహ్నం వరకు నీరు సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భవిష్యత్తులో జిల్లాలో మిషన్ భగీరథ త్రాగునీరు ప్రజలకు సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్టాండ్ బై మోటార్లు ఉంచుకోవాలని అన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం, అసిస్టెంట్ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్స్ నికిత, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవంతో గ్రామస్తులకు అవగాహన

## గూడచారాలు మూఢనమ్మకాలపై అవగాహన స్థానిక ఎస్సై మురళి




**కౌడిపల్లి అక్టోబర్ 30, (జనంసాక్షి)** మెదక్ జిల్లా కౌడిపల్లి మండల స్థానిక ఎస్సై మురళి ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా వెంకట్రావు పేట్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన సమావేశంలో గ్రామస్తులతో మాట్లాడుతూ మూఢాచారాలు గాని, రెండు గ్లాసుల పద్ధతి గాని, మూఢనమ్మకాలు గాని, ఇతర ఇతర అవగాహన లేని వాటి గురించి ప్రజలు లేనిపోని ప్రలోభాలకు గురి కావద్దని, అవగా హన కల్పించారు. దీనికి గ్రామస్తులు కూడా స్థానుకూలంగా స్పందించి మేము ఎలాంటి మూఢనమ్మకాలను నమ్మబోమని, ఎలాంటి గూడచా రాలకు పాల్పడమని, గ్రామస్తులమంతా కలిసిమెలిసి ఉంటామని తెలియజేయడంతో ఎస్సై మురళి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం నిత్యం రోడ్డుపై జరుగుతున్న ప్రమాదాల పట్ల గ్రామస్తులకు అవగా హన కల్పించారు. వెంకట్రావుపేట్ సరౌండింగ్ వద్ద నిత్యం జరుగుతున్న ప్రమాదాలను వివరిస్తూ వాహనదారులు వాహనాలు తీసుకొని బయలుదేరే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు, హెల్మెట్, లైసెన్సు, తప్పనిసరి వెంట తీసుకురావాలని అన్నారు. అలాగే గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం పట్ల దొంగతనాలను నివారించడమే కాకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి నిఘా ద్వారా కనిపెట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీహరి, తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగం ఇవ్వని కన్నడ మీడియం మాకెందుకు..?

**తెలంగాణలో కన్నడ మీడియం తొలగించండి, 371 వద్దు, మాకు రిజర్వేషన్ కవాలి,**

**ఐ రాష్ట ప్రభుత్వానికి సరిహద్దు ప్రాంత ప్రజల డిమాండ్**

**కృష్ణ, (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర, సరిహద్దులోని తెలంగాణ ప్రాంతం కృష్ణ మండల గ్రామాల్లో కొనసాగిస్తున్న దాదాపు 45 సంవత్సరాలు నుండి పాఠశాల నడుస్తున్నది. కానీ కన్నడ మీడియం పాఠశాలలతో ఎలాంటి ప్రయోజనం లేదని ఉద్యోగాలు ఇవ్వక పోగా అవమానాలకు.. అలాంటి కన్నడ మీడియం మాకెందుకు..?? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కృష్ణ మండలం పరిధిలోని, కన్నడ మాధ్యమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కర్ణాటకలో చదువుకొని ఉద్యోగం పొందాలంటే చాలా ఇబ్బందిగా పడుతున్నారు. ఇక్కడ చదువుకొని ఇంటర్మీడియట్, డిగ్రీ కర్ణాటకలో, అది వాళ్ళికిచ్చిన మైగ్రేషన్ సర్టిఫికెట్ ఉన్నందుకు, కర్ణాటకలో తెలంగాణ విద్యార్థులు ఉండాలంటే హాస్టల్లో తీసుకోరు. డిగ్రీ డిగ్రీ పాస్ అయిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగం పొందాలంటే తెలంగాణ రాష్ట్రం వ్యక్తి అని, క్యాస్ట్ సర్టిఫికెట్, తిసుకొని ఎంపిక అయిన తర్వాత, చిన్న చూపు చూసి విమర్శించి ఉద్యోగం ఇవ్వడం లేదు. చట్టపరంగా కర్ణాటకకి చెందిన 100 మందిలో అన్ని రాష్ట్రాల్లో ఉన్న కన్నడ మీడియం 5% ఐదుగురికి అందులో అందులో తెలంగాణ విద్యార్థులకు తీసుకున్నలని ఉంది. కానీ తీసుకున్నట్లయితే చాలా చిన్నచూపు చూస్తారు. దాంతో తెలంగాణలోని సుకర్లింగంపల్లి విద్యార్థులు గుడేబల్లూరు, ఖానాపూర్, చేగుంట, గురుజల్, వివిధ పాఠశాలలో కన్నడ మాధ్యమం రద్దు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. కర్ణాటకలో ప్రభుత్వ ఉద్యోగం పొందాలంటే ఫిజికల్ ,ఇంటర్వ్యూలో పాస్ అయిన తర్వాత మన టెన్త్ ఎస్ఎస్సి మార్స్ కార్డు చూసి దాన్ని గరిష్ట అంకం మొత్తం లేదంటూ అవమానించి పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో ఉన్న అన్ని పాఠశాలల్లో కన్నడ మాధ్యమం తీసివేసి తెలంగాణ పాఠశాలన్ని తెలుగు మాధ్యమ పాఠశాలలుగా మార్చాలని కోరుతున్నారు.

గుడేబల్లూర్ కాంగ్రెస్ నాయకుడు సోమ సంతోష్: సోమ సంతోష్ అనే వ్యక్తి తెలిపిన ప్రకారం వాళ్ళ భార్యకు పెళ్లై 15 సంవత్సరాలయింది పక్కనే ఉన్న రాయచూరులో చదివింది. కానీ నాన్ లోకల్ అని ఉద్యోగానికి పోతే తెలంగాణలో తీసుకోలేదు, అటు కర్ణాటకలో తీసుకొని లేరు. అని చెప్పారు. రిజర్వేషన్ లేదు అన్నారు, కర్ణాటకలో వేయాలంటే లేదు అన్నారు. ఇక్కడ వీళ్లు రిజర్వేషన్ రాసి ఇస్తే కదా..! అక్కడ ఇచ్చేది అన్నాడు. కన్నడ పాఠశాలను రద్దు చేయాలని కోరారు. సూకుర్ లింగంపల్లిలో ఇద్దరు విద్యార్థులకు ఒకటి టీచర్ ఉన్నారు. కృష్ణలో 45 విద్యార్థులకు మూడే టీచర్లు ఉన్నారు. మండల విద్యాధికారి నిజముద్దీన్ దీని గురించి అడిగితే తెలిపిన వాళ్ల సమాధానం మేము అన్ని భాషల గౌరవిస్తామని అన్నారు. ఇది అన్ని రాష్ట్రంలో ఆంధ్ర ఆదోని, అనంతపురం, గోవా బార్డర్లో, చదుకుంటున్న కన్నడ మీడియం విద్యార్థులకు ఇదే సమస్య ఉంటుంది బార్డర్ కదా.. అది ప్రజల నిర్ణయం అని అన్నారు.




# ఆర్థిక భారం ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదుకుంటుంది : గోదల బీరయ్య యాదవ్

**వీపనగండ్ల అక్టోబర్ 30 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను తహసిల్దార్ వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాము రాజశేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లారం సుదర్శన్ రెడ్డి, బస్వరాజ్ గౌడ్, ముదిగొండ గోపి,కావలి మహేష్, మీసాల మోహన్,కృష్ణయ్య తది తరులు కలిసి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక భారం ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పేద మధ్య తరగతి కుటుంబాల ప్రజలకు ఆర్థిక సహాయం చేస్తున్నారని అన్నారు.

## వికాస్ ఒకేషనల్ కళాశాలకు అనుమతులు లేవు : డిఐఈఓ

**సంగారెడ్డి, అక్టోబర్ 30 (జనం సాక్షి) :** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి శాంతినగర్‌లో గల ఉన్న వికాస్ ఒకేషనల్ కళాశాలకు ఎలాంటి అనుమతులు లేవని సంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 025-26 విద్యా సంవత్సరానికి సంగారెడ్డిలోని శాంతినగర్‌లోని ఐబి ఎదురుగా ఉన్న వికాస్ వొకేషనల్ జూని యర్ కళాశాలకు మంజూరు చేయలేదని తల్లిదండ్రులు,విద్యార్థులకు తెలియ జేస్తు న్నట్లు తెలిపారు. ఇంటర్మీ డియట్ కళాశాలల్లో ప్రవేశం కోరుకునే విద్యా ర్థులు, తల్లిదండ్రులు సంగారెడ్డిలోని వికాస్ వొకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రవేశం తీసుకోకూడదని తెలియజేశారు. ఎవరైనా విద్యార్థులు వికాస్ ఒకేషనల్ కళాశాలలో చేరినట్లయితే తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యాలయం ఎటువంటి బాధ్యత వహించదని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి తెలిపారు.

## గ్రామ పరిశుభ్రతపై అవగాహన సదస్సు

**- ఫీల్డ్ కోఆర్డినేటర్ హాలీం పాషా**




**గట్టు, అక్టోబర్ 30 (జనం సాక్షి)**

గట్టు మండలం చామన్ ఖాన్ దొడ్డి గ్రామములో భవిష్య భారత్ ఎల్‌టిఐ మైండ్ ట్రీ వారిసహకారంతో గ్రామ పరిశుభ్రత అవసరం పరిశుభ్రత పాటించడం ద్వారా గ్రామాలలో వ్యాధులు తగ్గుతాయి గ్రామ సదస్సులో తెలిపారు. ఫీల్డ్ కోఆర్డినేటర్ హాలీం పాషా మాట్లాడు తూ పరిశుభ్రత వల్ల తాగునీరు కలుషితమవడం, దోమలు, వ్యర్థాలు వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు నివారించవచ్చు అన్నారు. చెత్త బుట్టలు అందుబాటులో ఉంచుకున్నట్లయితే చెత్త చెదారం వంటివి వాటి ద్వారా నింపి దోమల నివారణ నుంచి కాపాడుకోవచ్చు అని గ్రామ సదస్సులో తెలిపారు. ఈ విధంగా, గ్రామ పరిశుభ్రతపై అవగాహన సదస్సులు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యకరమైన, పరిశుభ్ర సమాజం ఆవిర్భావానికి దోహదపడుతున్నాయన్నారు. పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, అంగన్వాడీ టీచర్, సిఓ లక్ష్మన్న, చిరు వాల్మీకి, ఈరమ్మ, ఆశ శంకరమ్మ, సతీష్ నర్సింహులు,రేవతి, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.





# కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేసిన అలంపూర్ సివిల్ కోర్టు జడ్జి

**మానవపాడు, అక్టోబర్ 30 (జనం సాక్షి)**
అలంపూర్ నియోజకవర్గం పరిధిలో, ఉండవెల్లి మండల పరిధిలోని కలుగొట్ల లోని.. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గురువారం అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మిథున్ తేజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్జి పాఠశాలలో రికార్డులు, తరగతి గదులు, వంటగది తదితర విభాగాలను సమీక్షిం చారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ వారి అభిప్రా యాల ను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఓ తో సమీక్ష సమావేశం నిర్వహిం చిన జడ్జి మిథున్ తేజ, విద్యతో పాటు క్రమశిక్షణ, క్రీడలు, సామాజిక విలువ లను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ సివిల్ కోర్టు న్యాయవాదులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## 1న దళితుల ఆత్మ గౌరవ నిరసన ర్యాలీ

**- ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్కేల ప్రవీణ్ కుమార్**

**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 30 (జనం సాక్షి):**



సిజేఐపై జరిగిన దాడికి నిరసనగా నవంబర్ 1న హైదరాబాద్‌లో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అరికెల ప్రవీణ్ కుమార్ కోరారు. చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి ఘటన మీద కేసు ఎందుకు నమోదు చేయడం లేదన్నారు. ఎన్నో కేసులను సుమోటోగా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు , న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి కనిపించడం లేదా..? విశ్వాసాలు, ధర్మాల పేరుతో దాడులు చేస్తే వారికి చట్టాలు వర్తించవా..? అని ప్రశ్నించారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే వరి అమ్మకాలు చేయాలి

**- జిల్లా మార్కెటింగ్ అధికారి**

**జోగిపేట అక్టోబర్ 30 (జనం సాక్షి)**
రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోని విక్ర హించుకోవాలని అక్కడనే రైతులకు మేలు జరుగుతుందని జిల్లా మార్కెటింగ్ డిపిఎం రమేష్ బాబు అన్నారు. అందోల్ మండలం మాసానిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మద్దతు ధర తో పాటు దళారుల బెడద లేకుండా 24 గంటల్లోనే మీ ఖాతాలో డబ్బులు పడుతుందని ఆయన చెప్పారు. ఆత్మ డైరెక్టర్ పి అశోక్, డిపిఎం రమేష్ బాబు, ఏ పిఎం దేవేందర్ , సీసీ రామయ్య, వి ఏ ఓ,లాయక్ అలీ, గ్రామ పెద్దలు రైతులు పి నారాయణ ,జనార్ధన్, రాజు, రవి సత్యం, గ్రామస్తులు రైలు పాల్గొన్నారు.




# ఉద్యోగం ఇవ్వని కన్నడ మీడియం మాకెందుకు.. ?




**కృష్ణ, అక్టోబర్ 30 (జనం సాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర, సరిహద్దులోని తెలంగాణ ప్రాంతం కృష్ణ మండల గ్రామాల్లో కొనసాగిస్తున్న కన్నడ మీడియం దాదాపు 45 సంవత్సరాలు నుండి పాఠశాల నడుస్తున్నది. కానీ కన్నడ మీడియం పాఠశాలలతో ఎలాంటి ప్రయో జనం లేదని ఉద్యోగాలు ఇవ్వక పోగా అవమా నాలకు.. అలాంటి కన్నడ మీడియం మాకెం దుకు..?? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కృష్ణ మం దలం పరిధిలోని , కన్నడ మాధ్యమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కర్ణాటకలో చదువుకొని ఉద్యోగం పొందాలంటే చాలా ఇబ్బందిగా పడుతు న్నారు. ఇక్కడ చదువుకొని ఇంటర్మీడియట్, డిగ్రీ కర్ణాటకలో , అది వాళ్ళికిచ్చిన మైగ్రేషన్ సర్టిఫికెట్ ఉన్నందుకు, కర్ణాటకలో తెలంగాణ విద్యార్థులు ఉండాలంటే హాస్టల్లో తీసుకోరు. డిగ్రీ పాస్ అయిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగం పొందాలంటే తెలంగాణ రాష్ట్రం వ్యక్తి అని, క్యాస్ట్ సర్టిఫికెట్, తిసుకొని ఎంపిక అయిన తర్వాత, చిన్న చూపు చూసి విమర్శించి ఉద్యోగం ఇవ్వడం లేదు. చట్టపరంగా కర్ణాటకకి చెందిన 100 మందిలో



అన్ని రాష్ట్రాల్లో ఉన్న కన్నడ మీడియం 5% ఐదు గురికి అందులో తెలంగాణ విద్యార్థులకు తీసుకు న్నలని ఉంది. కానీ తీసుకున్నట్లయితే చాలా చిన్న చూపు చూస్తారు. దాంతో తెలంగాణలోని సుకర్లి ఒగంపల్లి విద్యార్థులు గుడేబల్లూరు, ఖానాపూర్, చేగుంట, గురుజల్, వివిధ పాఠశాలలో కన్నడ మాధ్యమం రద్దు చేయాలని గ్రామ ప్రజలు కోరు తున్నారు. కర్ణాటకలో ప్రభుత్వ ఉద్యోగం పొందా లంటే ఫిజికల్, ఇంటర్వ్యూలో పాస్ అయిన తర్వాత మన టెన్త్ ఎస్ఎస్సి మార్స్ కార్డు చూసి దాన్ని గరిష్ట అంకం మొత్తం లేదంటూ అవమా నించి పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో ఉన్న అన్ని పాఠశాలల్లో కన్నడ మాధ్యమం తీసివేసి తెలంగాణ పాఠశాలన్ని తెలు గు మాధ్యమ పాఠశాలలుగా మార్చాలని కోరుతున్నారు. బిగుడేబల్లూరు కాంగ్రెస్ నాయకుడు సోమ సంతోష్ అనే వ్యక్తి తెలిపిన ప్రకారం



వాళ్ళ భార్యకు పెళ్లై 15 సంవత్సరాలయింది పక్కనే ఉన్న రాయచూరులో చదివింది. కానీ నాన్ లోకల్ అని ఉద్యోగానికి పోతే తెలంగాణలో తీసుకోలేదు, అ టు కర్ణాటకలో తీసుకొని లేరు. రిజర్వేషన్ లేదు. కర్ణాటకలో వేయాలంటే లేదు. ఇక్కడ వీళ్ల రిజర్వేషన్ రాసి ఇస్తే కదా..! అక్కడ ఇచ్చేది అన్నాడు. కన్నడ పాఠశాలను రద్దు చేయాలి. సూకుర్ లింగంపల్లిలో ఇద్దరు విద్యార్థులకు ఒకటి టీచర్ ఉన్నారు. కృష్ణ లో 45 విద్యార్థులకు మూడే టీచర్లు ఉన్నారు.
మండల విద్యాధికారి నిజముద్దీన్ దీని గురించి అడిగితే తెలిపిన వాళ్ల సమాధానం మేము అన్ని భాషల గౌరవిస్తాం. ఇది అన్ని రాష్ట్రంలో ఆంధ్ర ఆదోని, అనంతపురం, గోవా బార్డర్లో, చదుకుం టున్న కన్నడ మీడియం విద్యార్థులకు ఇదే సమస్య ఉంటుంది బార్డర్ కదా.. అది ప్రజల నిర్ణయం అని అన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతా ప్రజలకు రగ్గులు పంపిణీ



**సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ**

**అచ్చంపేట అక్టోబర్ 30 (జనం సాక్షి) :**
తుఫాన్ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా మరియు అచ్చంపేట నియోజకవర్గ వ్యాప్తంగా నిన్న కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో అచ్చంపేట మండలం మర్లపాడు తండా, కేష్య తండా గ్రామాలు నీటమునిగాయి విషయం తెలుసుకొని ఆయా గ్రామాల పరిస్థితులను తెలుసుకొని ముంపు ప్రాంతాల వారితో ఫోన్ ద్వారా మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షించి,
వరద ప్రభావానికి గురైన బాధితులకు సిబి ఎం ట్రస్ట్ సహకారంతో ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామ ప్రజలకు 100 కుటుంబాలకు రగ్గులను అందించడం జరిగింది. రగ్గులను సిపి సిబిఎం ట్రస్ట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులతో కలిసి వరద బాధిత కుటుంబాలకు అందజేశారు.

## మంజీర బ్యాక్ వాటర్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**రాయికోడు,అక్టోబర్ 30,(జనం సాక్షి)**
రాయికోడ్ మండలం మోరట్గా గ్రామ శివారులోని మంజీర నది బ్యాక్ వాటర్‌లో గురువారం గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యం అయినట్లు ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు. నీటిలో బోర్లాపడి తెలియాడుతూ స్థానికులకు



కనిపించడంతో తమకు సమాచారం అందించగా హుటాహుటిన తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశామన్నారు. వయస్సు అందజ 35 నుండి 40 సంవత్సరాలు ఉందని అతను లైట్ బ్రౌన్ (జాజు) కలర్ షర్ట్, నల్లని ప్యాంటు ధరించి ఉన్నాడని మృతుని గురించి వివరాలు తెలిసిన వారు రాయికోడ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని,మృతదేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు.

## తండ్రి కి కూతురు అంత్యక్రియలు



**అమీన్పూర్, అక్టోబర్ 30 (జనం సాక్షి)**
సీనియర్ జర్నలిస్టు చెరుకూరి రంగయ్య నాయుడు



అంత్యక్రియలు గురువారం అమీన్పూర్ మున్సిపల్ పరిధి ఐలాపూర్ స్మశాన వాటిక లో నిర్వహించారు. ఈ అంత్యక్రియలను రంగయ్య నాయుడు కూతురు హిమబిందు కొడుకు స్థానంలో పాడిన మోసి తల కొరివిని అంటించారు. రంగయ్య నాయుడుకి కుమారులు లేకపోవడంతో ఆ బాధ్యతలను కుమార్తె హిమబిందు నిర్వహించారు. చెరుకూరి రంగయ్య నాయుడు 50 ఏళ్లుగా జర్నలిస్టుగా ఈనాడు, ఉదయం పత్రికల్లో పని చేశారు.

# వర్షాలతో నష్టపోయిన పత్తి, వరి వేరుశనగ రైతులను ఆదుకోవాలి

- దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 20వేల నష్టపరిహారం ఇవ్వాలి
- వెంటనే సహాయక చర్యలు చేపట్టాలి
- బిఆర్ఎస్ మండల నాయకుడు బొడ్డు శ్రీశైలం



**చారకొండ, అక్టోబర్ 30 (జనంసాక్షి)** చారకొండ మండలంలో భారీ వర్షాలు కురవడంతో రైతులు చేతికి వచ్చిన పంటలు తీవ్రంగా నష్టం వాటిల్లిందని రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల నాయకుడు బొడ్డు శ్రీశైలం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బొడ్డు శ్రీశైలం గురువారం చారకొండ మండల కేంద్రంలోని విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ..గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పత్తి వరి వేరుసెనగ పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి గ్రామాలలో రైతులు పండించిన పంటలు నష్టపోయిన తీరును గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. నష్టపోయిన పత్తి వేరుసెనగ వరి పంటలను అంచనావేసి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని అన్నారు.రైతులకు రైతుబంధు సరిగా లేక పంటలు పండక పోవడం నష్టాల పాలైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. భారీ వర్షాలతో పత్తి వరి వేరుశనగ దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవే దం వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని అన్నారు. మంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరానికి 20వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా భారీ వర్షాల కారణంగా గ్రామాలలో రాకపోకలకు ఇబ్బంది జరుగుతున్నాయని రోడ్లు మరమ్మతులు చేయించి వంతెనలు మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. భారీ వర్షాలకు చెరువులు కుంటలు తెగిపోతున్న సందర్భంలో రైతులు ప్రజలు జాగ్రత్తగా ఉండా లని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లారాదని ఆయన అన్నారు.

## నేడు రన్ ఫర్ యూనిటీ విజయవంతం చేయండి

- రాజోలి ఎస్ఐ కె.గోకారి



**రాజోలి, అక్టోబర్ 30 (జనంసాక్షి) :** రాజోలి మండల కేంద్రంలో నేడు 'రన్ ఫర్ యూనిటీ' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ కె గోకారి తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా'రాష్ట్రీయ ఏక్తా దివస్ -2025 ' ను పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కావున ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నేడు ఉదయం 7 గంటలకు రాజోలి మండల కేంద్రంలోని గాంధీ చౌక్ చేరుకోవాలని సూచిం చారు. అక్కడ ఈ కార్యక్రమం ప్రారంభమై 2 కిలోమీటర్లు నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సోదరభావాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలందరూ యువత, విద్యార్థులు, ప్రభుత్వ సిబ్బంది, అన్ని సంఘాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని ఎస్ఐ పిలుపునిచ్చారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రపత్తంగా ఉండాలి

- ఎస్ఐ నవీద్

**కృష్ణ, (జనం సాక్షి):** తుఫాన్ ప్రభావం వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణ మండలం నది పరివారక ప్రాంత ప్రజల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూ చించారు. ప్రజలు అత్యవసర పనులు ఉం టేనే బయటకు రావాలని చెప్పారు. రైతులు, ప్రజలు విద్యుత్తు స్తంభాలకు, విద్యుత్ పరిక రాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాహనదారులు రోడ్డు మీద అత్యంత వేగంగా ప్రయాణించేలా దన్నారు. గ్రామంలో కల్వర్టుగా పరిసర ప్రాంతాల్లో ఉండవద్దని కొందరు యువకులు కృష్ణ నదిలో, చెరువులో, వాగుల్లో సెల్ఫీ దిగడానికి,ఈతకు, చేపలు పట్టేందుకు వెళ్లవద్దని సూచించారు. ముఖ్యంగా గొర్రెలు కాపర్లు చాలా జాగ్రత్తగా ఉండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెట్ల కింద ఉండరాదని రైతులు వ్యవసాయ బావులు వద్దకు వెళ్లేటప్పుడు కరెంటు మోటార్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు ద్వారా పోలీసులకు సంప్రదించాలని కృష్ణ ఎస్ఐ నవీద్ తెలిపారు.

## ఏసీబీ వలలో ట్రాన్స్కో డిఈ

ద్వారా రూ 9 వేలు చెల్లించి రూ. 21 వేలు గురువారం ఇస్తానని చెప్పాడు. ఒప్పందం ప్రకారం డీఈ డబ్బులు ఇవ్వాలని అడగగా బాధిత రైతు ఏసీబీ నీ ఆశ్రయించాడు. అధికారులు పక్కాగా వల వేసి రూ.21 వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ దాడిలో ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ రెడ్డితో పాటు సిబ్బంది ఉన్నారు.



## వరద ప్రభావిత ప్రాంతా ప్రజలకు రగ్గులు పంపిణీ

- సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ

**అచ్చంపేట అక్టోబర్ 30 (జనం సాక్షి) :** మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా మరియు అచ్చంపేట నియోజకవర్గ వ్యాప్తంగా నిన్న కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో అచ్చంపేట మండలం మర్లపాడు తండా, కేష్య తండా గ్రామాలు నీటమునిగాయి విషయం తెలుసుకొని ఆయా గ్రామాల పరిస్థితులను తెలుసుకొని ముంపు ప్రాంతాల వారితో ఫోన్ ద్వారా మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షించి, వరద ప్రభావానికి గురైన బాధితులకు సిబి ఎం ట్రస్ట్ సహకారంతో ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామ ప్రజలకు 100 కుటుంబాలకు రగ్గులను అందించడం జరిగింది. రగ్గులను సిపి సిబిఎం ట్రస్ట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులతో కలిసి వరద బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగింది..

## జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ"



**మెదక్, అక్టోబర్ 30 (జనం సాక్షి):** జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 31న సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి 150వ జయంతి పురస్కరించుకొని, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా అదనపు ఎస్పి ఎస్ మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం ఏడు గంటలకు బోధన్ చౌరస్తా నుంచి రాందాస్ చౌరస్తా వరకు కొనసాగు తుందని తెలిపారు. యువత, ప్రజలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పిలుపునిచ్చారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

ఈ సందర్భంగా బోధనా అంశాల గురించి విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యార్థుల సమ్మెటివ్ అసిస్మెంట్ పరీక్షలను జరగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పరీక్షలు ఏ విధంగా రాస్తున్నారు అని అడిగారు. విద్యార్థులకు అందించే భోజనం సదుపాయల పై ఆరా తీశారు. విద్యార్థులకు ఫుడ్ సేఫ్టీ ముఖ్యమని విద్యార్థులకు భోజనం అందించక ముందు కమిటీ ద్వారా టేస్ట్ చేయాలన్నారు. మెస్ కమిటీ ఫాం చేశారా? మెస్ కమిటీలో ఎంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులు ఉన్నారని ప్రతి ఒక్కసారి రిజిస్టరును కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాల న్నారు. లార్నింగ్ ఇంప్రుమెంట్ ప్రోగ్రాం పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకు న్నారు. వెనుకబడిన సి డి గ్రూప్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకోవాల న్నారు. ఎఫ్ఆర్ఎస్ ద్వారా విద్యార్థుల అటెండెన్స్ కు , జనరల్ రిజిస్టర్ కు తేడా ఉండడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఏ జీ ఆర్ రిజిస్టర్, అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్ లో విధిగా అన్ని వివరాలు ఉండాలన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండ పాఠశాలకు వచ్చేటట్లు చూడాలన్నారు.800 వందల పైచిలుకు విద్యార్థులు ఉన్న పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.ఎం ఎం ఎం ఎస్ కు ఎంతమంది సిద్ధం అవుతున్నారనీ, లైబ్రరీలో ఎన్నిరకాల పుస్తకాలు ఉన్నాయని పార్ట్ 1 బుక్స్ వచ్చాయా ? పార్ట్ 2 బుక్స్ అందాయా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ల్యాబ్ లో పరికరాల పై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయులు ఎలా బోదిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్పోర్ట్స్ లో ఏయే ఆట వస్తువులు ఉన్నాయని అడగగా వాలి బాల్, ఫుడ్ బాల్ మరియు బ్యాట్, చెస్, ఆటవస్తువులు ఉన్నాయని రోజూ ఆడుతామని కలెక్టర్ కు తెలిపారు.ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు మరుగుదొడ్లు అవసరమని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ఆమె శాంక్షన్ చేయిస్తా అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఏం గోవిందా రాజు,జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, సిఎంఓ రాజేందర్ కుమార్, మధ్యాహ్న భోజన పథకం ఇంచార్జ్ యాదయ్య మండల విద్యాశాఖ అధికారి బాల కిష్టప్ప,పాఠశాల ప్రధానోపాధ్యా యులు సవిత పాల్గొన్నారు.

## గత ఏడాది డిమాండ్‌లో 50 శాతమే సరఫరా

పెరీనియల్ చెరువులకు బొత్స, రౌట, మ్రిగాల రకాలకు చెందిన చేప పిల్లలను అందిస్తారని చెప్పారు. అలాగే మిగిలిన 387 సీజనల్ చెరువులకు గత ఏడాదిలో 23.86 లక్షల చేప పిల్లలను సరఫరా చేయగా ఈ ఏడాది 47.73 లక్షల చేప పిల్లలను ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు. సీజనల్ చెరువుల్లో బొత్స, రౌట రకాలతో పాటుగా బంగారు తీగ రకాలను కూడా ప్రభుత్వం అందిస్తుందని అనిరుధ్ రెడ్డి వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వం గత ఏడాది కంటే రెట్టింపు సంఖ్యలో చేప పిల్లలను చెరువుల్లో వదలడం ద్వారా ఈ ఏడాది ముది రాజులకు వచ్చే ఆదాయం కూడా రెట్టింపు అవుతుందని అభిప్రాయపడ్డారు. చేప పిల్లల సమస్యను పరిష్కరించి ముదిరాజులు ఆర్థికంగా బలోపేతం కావడానికి చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రికి సందర్భంగా అనిరుధ్ రెడ్డి కృతజతలు తెలిపారు.

## రైతులకు అండగా ఉండండి

చేయాలన్నారు. కేంద్రా లకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తేమ శాతం చూసి కొనుగోలు చేయాలనీ.... వర్షం వల్ల పూర్తిగా తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్‌లకు తరలించాలన్నారు. వాతా వరణ దృష్ట్యా.. రైతులు కూడా తేమ శాతం వచ్చాకనే ధాన్యాన్ని కొనుగోలు కేం ద్రాలకు తీసుకరావాలాన్నారు. కొద్దిగా తడిసి న ధాన్యం అరబెట్టుకునేందుకు టార్పాలిన్ లను ఇచ్చి రైతులకు సహకరించా లన్నారు. నవంబర్ మొదటి వారంలో ఇంకా ఎక్కువ ధాన్యం వచ్చే అవకాశం ఉంటుందని... ఈలోగా కేంద్రాలలో ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో... వేగవంతం గా జరగాలన్నారు. ధాన్యం కొనుగోలు విష యంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తు న్న క్రమంలో.... అధికారులు కూడా అంతే శ్రద్ధగా.. బాధ్యతగా విధులు నిర్వహించాలని ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి ధాన్యం కొను గోలు కేంద్రాన్ని జిపిఓ, స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ పర్యవేక్షణ చేయాలని ప్రతి కేంద్రం లో మూమెంట్ రిజిస్టర్ పక్కాగా నిర్వహణ జరిగేలా చూడాలన్నారు. అలాగే ప్రతి కేంద్రంలో ఫ్లెక్సీ పైన రాష్ట్ర, జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్లు తప్పక ప్రదర్శించాలన్నారు. ట్రక్ షీట్ అప్డేషన్ ఎప్పటికప్పుడు జరగాలని ప్రతి కేంద్రంలో కనీస మౌలిక వస తులు ఉండాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన అన్ని ధాన్యం కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని ప్రాపర్‌గా అన్ని ప్రక్రియల నిర్వహణ సరిగ్గా ఉండాలని... నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక, రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.